# గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ.

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31:** నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నందు గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భవనాసి వెంకటసుబ్బయ్య శెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో భవనాసి జువెలర్స్ ఆధ్వర్యంలో భవనాసి జ్యువెలర్స్ యజమాని భవనాసి నాగ మహేష్ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా గణేష్ నిమజ్జనం సందర్భంగా భవనాసి జ్యువెలర్స్ షాపు ఎదుట భవనాసి నాగమహేష్, వారి సోదరులు భవనాసి వాసు ఆధ్వర్యంలో అన్న



ప్రసాద వితరణ జరగడం అభినందనీయమని, ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని కోరారు. భవనాశి నాగ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర మహోత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి రామకృష్ణారెడ్డి వినయ్ పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు నగరంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో

# వినాయక స్వామి లడ్డువేలం పాట.

**వేలంపాటలో లడ్డును దక్కించుకున్న భాస్కరరావు కుటుంబ సభ్యులు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 31:** నంద్యాల పట్టణంలో వినాయక చవితి రోజు నుండి ఐదు రోజులపాటు పూజలందుకున్న అనంతరం ఆదివారం నాడు వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాట లో జి భాస్కర్ రావు కుటుంబ సభ్యులు 42 వేల రూపాయలకు స్వామివారి ప్రసాదాన్ని చేయించుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఊరిగా జరిగిన వేలంపాటలో 42 వేల రూపాయలకు కైవసం చేసుకున్న భాస్కర్ రావు కుటుంబ సభ్యులు ఐదు రోజుల ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డును తమ కుటుంబం కైవసం చేసుకునేందుకు కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.